NAM
T

calling all readers to connect with us
for all things Visakhapatnam at
twitter - @VizagConnect
www.facebook.com/VizagConnect

# Yanamala to inaugurate CMA summit

SPECIAL CORRESPONDENT

**VISAKHAPATNAM:** The Institute of Cost Accountants of India (ICAI), Southern India Regional Council, will be holding a two-day regional CMA Summit-2015 on sustainable management of natural resources.

The summit on 'Cost and Management (CMA) – a game changer in strengthening the national economy through sustainable management of natural resources' beginning Friday at Sai Priya Beach Resorts here is being hosted by the ICAI-Ukkunagaram Chapter. It will focus on use of natural resources for overall productivity of industry, summit coordinator P.V.N. Madhav told the media here on Tuesday.

Various issues related to the topic will be discussed at the technical sessions. The two-day summit will be inaugurated by Finance Minister Yanamala Ramakrishnudu.

2 విశాఖపట్నం
నవంబర్ 25 బుధవారం 2015
విజయభాను
VISAKHAPATNAM | NOV-25 - 2015 | VIJAYABHANU

# 27నుంచి సీఎంఏ సదస్సు




విశాఖపట్నం: ఈనెల 27, 28 తేదీలలో ప్రాంతీయ సీఎంఏ సదస్సు జరుగుతుందని ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా సదరన్ ఇండియా రీజనల్ కౌన్సిల్ ఛైర్మన్ కె.సన్యాసిరావు వెల్లడించారు. ఆయన మంగళవారం ప్రముఖ హోటల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సదస్సు రుషికొండలోని సాయి ప్రియ రిసార్ట్స్‌లో జరుగుతాయని తెలిపారు. ప్రకృతి వనరుల వినియోగం ద్వారా దేశ ఆర్థికాభివృద్ధి అంశంపై ఈ సదస్సు జరుగుతుందన్నారు. దేశ నలుమూలల నుంచి 500 మంది వరకు ప్రతినిధులు పాల్గొంటారన్నారు. నగరంలో విశాఖపట్నం, ఉక్కునగరం ప్రాంతాలలో రెండు ఛాప్టర్లు పనిచేస్తున్నాయన్నారు. రూరల్ ఇండియాలో భాగంగా పలు అంశాలపై చర్చిస్తామన్నారు. పరిశ్రమలలో కంపెనీ సెక్రటరీ వంటి పోస్టులతో ఉపాధి అవకాశాలు మెండుగా వుంటాయన్నారు. వార్షిక వేతనాలు రూ.8 లక్షల వరకు అందుతాయన్నారు. సంస్థ విశాఖ ఛాప్టర్ ఛైర్మన్ పి.ఎన్.మాధవ్ మాట్లాడుతూ ఈ సదస్సులో ప్రకృతి వనరులు, ఖనిజాల వినియోగం అంశాలపై చర్చిస్తామన్నారు. పరోక్ష పన్నుకి సంబంధించి దేశమంతా ఒకే విధానం అమలులోకి రానుందన్నారు. ఈ సదస్సులో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కేఇ. కృష్ణమూర్తి, మంత్రి గంటా శ్రీనివాసరావు, ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు, స్టీల్‌ప్లాంట్ సీఎండీ మధుసూదన్ తదితరులు పాల్గొంటారన్నారు. మీడియా సమావేశంలో విశాఖ ఛాప్టర్ కార్యదర్శి రామకృష్ణ పాల్గొన్నారు.

విశాఖపట్నం
ఆంధ్రప్రభ
బుధవారం, 25 నవంబర్ 2015
12 పేజీలు

# 27, 28 తేదీల్లో కాస్ట్ మేనేజ్‌మెంట్ సదస్సు




**జగదాంబ, నవంబర్ 24(కెఎన్ఎన్):** ఈనెల 27,28 తేదీలలో కాస్ట్ అండ్ మేనేజ్‌మెంట్ రంగంలో అకౌంటెంట్లకు ఎదురవుతున్న సమస్యలు అంశాలపై విశాఖలో సదస్సు నిర్వహిస్తున్నట్లు ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంట్స్ ఆఫ్ ఇండియా దక్షిణ ప్రాంత రీజనల్ కౌన్సిలర్ ఛైర్మన్ కె.సన్యాశిరావు తెలిపారు. మంగళవారం ఉదయం ద్వారకానగర్‌లో ఓ హోటల్‌లో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థతో పాటు పరిశ్రమలు, సంస్థలు, వ్యక్తిగత వృత్తిదారులు అన్ని అకౌంట్ల లావాదేవీలను నిర్వహిస్తున్న అకౌంటెంట్లకు ఎదురవుతున్న సమస్యలపై చర్చించేందుకు పరిష్కార మార్గాలు అన్వేశించేందుకు అవసరమైన నిర్ణయాలు ఈ సదస్సులో తీసుకుంటామన్నారు. ఈ రెండు రోజుల పాటు సిఎంఎ సమిట్ 2015 పేరున ఈ సదస్సును విశాఖలో సాయిప్రియ టీచర్‌సార్ట్స్‌లో నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఎస్ఐఆర్‌సి , ఐసిఎఐ సంయుక్త ఆధ్వర్యంలో ప్రతీ ఏటా దేశంలోని వివిధ నగరాలలో ఇటువంటి సదస్సులు నిర్వహిస్తున్నట్లు వివరించారు. దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు అవసరమైన సూచనలు రూపొందించి ప్రభుత్వానికి అందిస్తామన్నారు. సహజ వనరులను ఉపయోగిస్తూ ప్రభుత్వ, ప్రయివేటు నిర్వాహణ రంగంలో ఖర్చులు తగ్గించేందుకు కృషి చేస్తామన్నారు. సమావేశంలో ఐ.సి.ఎ.ఐ. కార్యదర్శి ఎమ్.రామకృష్ణ సభ్యులు పి.వి.ఎస్.మాదవ్ తదితరులు పాల్గొన్నారు.